72)దేసాక్షి/శహన

ప॥ ఏవీ నుపాయాలుగావు యెక్కువ భక్తేకాని। దావతి బడక యిది దక్కితే సులభము॥

చ॥ ముంటిపై సుఖమందుట ముక్కున నూరుపువట్టి। దంటవాయువు గెలువదలచేదెల్లా।

************************************************************************************************************



************************************************************************************************************

వెంటికవట్టుక పోయి వెస గొండ వాకుట। వెంట గర్మమార్గమున విష్ణుని సాధించుట॥

చ॥ యేనుగుతో బెనగుట యిల నిరాహారియై। కాననిపంచేంద్రియాల గట్టబోవుట।
నానించినుపగుగిళ్ళు నమలుట బలిమిని। ధ్యానించి మనసుబట్టి దైవము సాధించుట॥

చ॥ దప్పికి నెండమావులు దాగ దగ్గరబోవుట। తప్పుజదువులలో దత్త్వము నెంచుట।
పిప్పిచవి యడుగుట పెక్కుదైవాల గొలిచి। కప్పిన శ్రీవేంకటేశుకరుణ సాధించుట॥